క్లుప్తంగా

పాఠశాలలకు క్రికెట్ కిట్ల అందజేత



మంత్రి హరీశ్ రావుకు క్రికెట్ కిట్స్ అందజేస్తున్న ట్రస్ట్ ప్రతినిధులు

సిద్దిపేటజోన్: సమాజ శ్రేయస్సే ధ్యేయంగా పనిచేస్తున్న శ్రేయోభిలాషి సేవా ట్రస్ట్ సేవలు అభినందనీయమని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. గురువారం సిద్దిపేటలోని క్యాంపు కార్యాలయంలో ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని హరీశ్ రావుకు శ్రేయోభిలాషి సేవా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు విష్ణు జగతి 138 ప్రాథమిక ఉన్నత పాఠశాలలకు క్రికెట్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రికి శ్రేయోభిలాషి సేవా ట్రస్ట్ ప్రతినిధులు శాలువా కప్పి సత్కరించారు. అనంతరం సలహాదారులు దామోదరచారి తెలుగు నుంచి ఇంగ్లీష్ అనువాదం చేసిన వివిధ పుస్తకాలను మంత్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రేయోభిలాషి సేవా ట్రస్ట్ గౌరవాధ్యక్షులు వెంకటేశం, మల్లేశం, రాష్ట్ర మీడియా కన్వీనర్ చంద్రశేఖర్, సభ్యులు గోపాల్, సత్యనారాయణ, చంద్రమౌళి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పూసల సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాస్



పూసల సంఘం నూతన కార్యవర్గ సభ్యులు

నంగునూరు(సిద్దిపేట): పూసల సంఘం మండలాధ్యక్షుడిగా నంగునూరుకు చెందిన గుంటిపల్లి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. గురువారం పూసల సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా మద్యబోయిన రాజు, కోశాధికారిగా గుంటుపల్లి ఎల్లదాసు, ఉపాధ్యక్షుడిగా నవీన్, గౌరవాధ్యక్షుడిగా తుపాకుల దుర్గేశం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కులవృత్తిని నమ్ముకొని జీవిస్తున్న పూసల కులస్తుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

హనుమాన్ దేవాలయానికి భూమి పూజ



పూల్‌నాయక్ తండాలో పనులు ప్రారంభిస్తున్న భక్తులు

హుస్నాబాద్‌రూరల్: హుస్నాబాద్ మండలం వంగరామయ్యపల్లి పూల్‌నాయక్ తండాలో హనుమాన్ దేవాలయ నిర్మాణానికి గురువారం భూమి పూజ చేశారు. గిరిజన ప్రాంతంలో వెలసిన హనుమాన్ విగ్రహానికి పూజలు చేస్తు భక్తిని చాటుకుంటున్నారు. గుడి నిర్మించాలనే అలోచనతో గిరిజనులు అందరు కలిసి కట్టు ఆలయ నిర్మాణ పనులను ప్రారంభించారు. స్వామి, రమేశ్‌నాయక్, సంపత్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

6న మిరుదొడ్డిలో 5కే రన్ పోటీలు



మాట్లాడుతున్న ఎస్ఐ శ్రీధర్‌గౌడ్

మిరుదొడ్డి(దుబ్బాక): పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 6న మిరుదొడ్డి మండల కేంద్రంలో 5కే రన్ పోటీలను నిర్వహిస్తారని ఎస్ఐ శ్రీధర్ గౌడ్ తెలిపారు. గురువారం మిరుదొడ్డి పోలీస్ స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ వయస్సుతో సంబంధం లేకుండా ప్రతీ ఒక్కరు పాల్గొని 5కే రన్ పోటీలను విజయవంతం చేయాలని కోరారు. సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాపురెడ్డి, ఉపాధ్యక్షుడు కాస రాజు, మెదక్ ఉమ్మడి జిల్లా బాల్ బాడ్మింటన్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గొట్టం భైరయ్య, తిరుమల బాబు తదితరులు పాల్గొన్నారు.

మొరాయించిన ఆర్టీసీ బస్సు

అక్కన్నపేట(హుస్నాబాద్): హుస్నాబాద్ నుంచి అక్కన్నపేట మండలం కేశనాయక్‌తండా మీదుగా సికింద్రాబాద్‌కు వెళ్లాల్సిన హుస్నాబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ మినీ బస్సు అక్కన్నపేట ఎంపీడీఓ కార్యాలయం ఎదుట మొరాయించింది. అక్కడే ఉన్న స్థానికులతో పాటు ప్రయాణికులు నెట్టిన కూడా బస్సు స్టార్ట్ కాలేదు. దీంతో మరొక బస్సులో ప్రయాణికులను తీసుకెళ్లారు.

క్రీడలతో మానసికోల్లాసం

మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత

హుస్నాబాద్: ప్రతీ మనిషి తప్పనిసరిగా వ్యాయామం చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత అన్నారు. హుస్నాబాద్ రన్నర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని ఎల్లమ్మ చెరువు కట్టపై 5కె రన్ నిర్వహించారు. అనంతరం గెలిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రన్నర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆకుల వెంకట్ మాట్లాడుతూ మూడు సంవత్సరాలుగా ఆఫ్ మారథాన్, రన్నింగ్ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర ఆవిర్భావ సందర్భంగా జూన్ 12న నిర్వహించే రన్నింగ్ పోటీలలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మహేశ్, రన్నర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అమ్మిగల రమేశ్, కో ఆర్డినేటర్ చింతకింది శ్రీనివాస్, కౌన్సిలర్లు బోజు రమాదేవి, పెరుక భాగ్యరెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఐక్యతతో ముందుకు సాగాలి

దుబ్బాక: యువత సమాజంలో ఐక్యతతో ముందుకు సాగాలని దుబ్బాక మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనిత భూంరెడ్డి, సీఐ మున్నూరు కృష్ణ అన్నారు. గురువారం దుబ్బాక పట్టణంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 5కే రన్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దుబ్బాక మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూంరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తి



హుస్నాబాద్: బహుమతులు అందజేస్తున్న ఆకుల రజిత

జీవితంలో ఒడిదుడుకులను ఎదుర్కోవడానికి ఔషధంలా పని చేస్తుందన్నారు. క్రీడలతో శారీరక ధృడత్వంతో పాటు మానసికోల్లాసానికి తోడ్పడుతుందన్నారు. దుంపలపల్లికి చెందిన స్వామి మొదటి స్థానం, దుబ్బాకకు చెందిన శ్రీనివాస్‌కు రెండోవ, విశాంక్ 3వ స్థానంలో నిలిచారు. విజేతలకు సీఐ మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక ఎస్ఐ బత్తుల మహేందర్, మిరుదొడ్డి ఎస్ఐ శ్రీధర్ గౌడ్, కౌన్సిలర్ స్వామి, సర్పంచ్ శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు భూంరెడ్డి, పీఈటీలు దేవరాజ్, రవి, భాను, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం

నంగునూరు(సిద్దిపేట): ఆరోగ్యమే మహాభాగ్యమని



నంగునూరు: పోటీలో పాల్గొన్న యువకులు

రాజగోపాల్‌పేట ఎస్ఐ రాజుగౌడ్ అన్నారు. ఆరోగ్య పరిరక్షణకు ప్రతీ రోజు జాగింగ్, వ్యాయామం, యోగా చేయాలని ఆయన తెలిపారు. కొండంరాజ్‌పల్లి, ఖాత గ్రామాల్లో గురువారం 5కే రన్ నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు దశమంతరెడ్డి, విజయలక్ష్మి, బ్రహ్మచారి, శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రాజయ్య, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

అధికారమే లక్ష్యంగా పనిచేయాలి

కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అత్తూఇమామ్

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకరావడమే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పని చేయాలని పట్టణ అధ్యక్షుడు అత్తూఇమామ్ అన్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్‌లో చేరే ఇతర పార్టీల నాయకులను, కార్యకర్తలను స్వాగతిస్తున్నామన్నారు. పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు నిజాయతీతో పార్టీ గెలుపునకు కృషి చేయాలన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పని చేస్తూ కాంగ్రెస్ హయంలో ప్రవేశపెట్టిన పథకాలను గడప, గడపకు వెళ్లి



మాట్లాడుతున్న అత్తూఇమామ్

ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి మధు, యువజన పట్టణ అధ్యక్షుడు గయాజుద్దీన్, ఎన్ఎస్‌యుఐ వర్కింగ్ ప్రెసిడెంట్ రాశాద్, మెరుగు రాజు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

పట్టుపురుగుల పెంపకంతో రైతులకు లబ్ధి

జెడ్పీటీసీ గిరి కొండల్‌రెడ్డి

మద్దూరు(హుస్నాబాద్): పట్టు పురుగుల పెంపకంతో రైతులకు లబ్ధి చేకూరుతుందని జెడ్పీటీసీ గిరి కొండల్‌రెడ్డి అన్నారు. గురువారం దూళ్మిట్ట మండలంలోని జాలపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన రైతుల అవగాహన సదస్సులో ఆయనతో పాటు సెరికల్చర్ ఏడీ ఇంద్రసేనారెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి తదితర పంటల సాగుకు నీటి ఉపయోగం ఎక్కువగా ఉంటుందని అదే మల్బరీ సాగుకు నీటి వాడకం తక్కువగా ఉంటుందన్నారు. అంతేకాకుండా పట్టు పురుగుల సాగు కాలం 25రోజులేన్నారు. తక్కువ పెట్టుబడితో అధిక లాభలు పొందే పంట పట్టుపురుగుల పెంపకమేనని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చెట్కూరి కల్యాణికమాలకర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గిరి కొండల్‌రెడ్డి

ఉత్సవాలు జరపడం సిగ్గుచేటు

కాంగ్రెస్ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి

దుబ్బాక: హామీలను తుంగలోతొక్కి ఉత్సవాలు నిర్వహించడం సిగ్గుచేటని కాంగ్రెస్ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం దుబ్బాకలోని కాంగ్రెస్ క్యాంప్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఏం అభివృద్ధి చేశారని ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలను చేపడుతుందని మండిపడ్డారు. గడిచిన 9 సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏ రంగాన్ని కూడా అభివృద్ధి చేయలేదన్నారు. రుణమాఫీ చేస్తామంటూ రైతులను ప్రభుత్వం మోసం చేసిందన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తామని హామీనిచ్చిన సీఎం కేసీఆర్ ఇప్పటి వరకూ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కేజీ టూ పీజీ విద్య, దళితులకు 3 ఎకరాల పంపిణీ, దళితబంధు వంటి హామీలను



మాట్లాడుతున్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి

ప్రభుత్వం అమలు చేయలేదని చెప్పారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పి కాంగ్రెస్‌ను గెలిపించుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కొంగరి రవి, ఆకుల భరత్, కిషన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, రాజిరెడ్డి, శ్రీనివాస్, రాములు, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో లాభాలు



రైతులకు అవగాహన కల్పిస్తున్న రవళి

హుస్నాబాద్‌రూరల్: ఆయిల్ ఫామ్ సాగు చేస్తే లాభాలు వస్తాయని ఉద్యానవనశాఖ అధికారిణి రవళి అన్నారు. గురువారం మహ్మదాపూర్‌లో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రవళి పంటల సాగులో వచ్చే లాభాల గురించి వివరించారు. ఈ సాగుకోసం మూడేళ్ల కష్టపడితే 30 ఏళ్ల వరకు పంట దిగుబడులు వస్తాయని చెప్పారు. పంట సాగు చేసే రైతులకు మూడేళ్ల వరకు రూ.41,325ల సబ్సిడీని ప్రభుత్వం అందిస్తుందన్నారు. దీంతో పాటు బిందు సేద్యం కోసం డ్రిప్ పరికరాలను 90శాతం సబ్సిడీపై రైతులకు మంజూరు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పిట్టల సంపత్, రైతులు పాల్గొన్నారు.

అన్నదాతల సంక్షేమమే ధ్యేయం

గజ్వేల్‌రూరల్: అన్నదాతల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని గజ్వేల్ ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ఐఓసీ(ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్)లోని ఆత్మ కమిటీ కార్యాలయంలో గురువారం గజ్వేల్ ఏడీఏ బాబునాయక్‌తో దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఊడెం కృష్ణారెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ అభివృద్ధిలో ఆదర్శంగా నిలిచిందన్నారు.



మాట్లాడుతున్న ఊడెం కృష్ణారెడ్డి

దశాబ్ది సంబరాలు అంబరాన్నంటాలి

హుస్నాబాద్: తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లపై పట్టణంలోని టీచర్స్ ట్రైనింగ్ సెంటర్‌లో గురువారం రాత్రి ఎమ్మెల్యే సతీష్‌కుమార్ అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం అమరులకు నివాళులు అర్పించి పతాకావిష్కరణ చేస్తారన్నారు. జూన్ 3 తెలంగాణ రైతు దినోత్సవం సందర్భంగా నియోజకవర్గంలో 39 రైతు వేదికల్లో, ఒక్కొక్క రైతు వేదికలో 1000మందితో మొత్తం 39 వేల మంది రైతులతో రైతు దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జెడ్పీచైర్మన్ సుధీర్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత, ఎంపీపీలు లకావత్ మానస, మాలోతు లక్ష్మి, కీర్తి, జెడ్పీటీసీ భూక్య మంగ, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడబోయిన రజని తదితరులు పాల్గొన్నారు.

చేర్యాల(సిద్దిపేట): రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని రాంపూర్ సర్పంచ్ తివారి దినేష్ అన్నారు. ఈ సమావేశంలో కార్యదర్శి రాజమణి, వార్డు సభ్యులు నర్సిరెడ్డి, రాజు, అధికారులు శ్రీనివాస్, రవి, యాదగిరి, భారతి, సుజాత తదితరులు పాల్గొన్నారు.



హుస్నాబాద్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్

గజ్వేల్‌రూరల్: పోరాడి సాధించుకున్న తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పాలన సాగిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పేర్కొన్నారు. గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రాన్ని సాధించుకున్న తర్వాత సీఎం కేసీఆర్ అద్భుతమైన పథకాలను చేపట్టి దేశం దృష్టిని ఆకర్షించారని పేర్కొన్నారు.

దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిద్దాం

హుస్నాబాద్: రాష్ట్ర అవతరణ వేడుకలను ఘనంగా నిర్వహించాలని గురువారం మున్సిపల్ సమావేశ మందిరంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఇంచార్జి కమిషనర్ సాయిప్రణీత్, ఆర్ఐ క్రిష్ణ, ఇంచార్జి సానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్, సీఈఓ రాజు, తదితరులు పాల్గొన్నారు.



చేర్యాల: మాట్లాడుతున్న రాజమణి

కంటి వెలుగు సద్వినియోగం చేసుకోవాలి



కంటి పరీక్షల నిర్వహణను పరిశీలిస్తున్న ఎంపీపీ సాయిలు

మిరుదొడ్డి(దుబ్బాక): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ గజ్జెల సాయిలు కోరారు. మండల పరిధిలోని లక్ష్మినగర్‌లో గురువారం కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజారోగ్యంపై కేసీఆర్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు తుమ్మల బాల్‌రాజు, సర్పంచ్ పిట్ల సత్యనారాయణ, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు సూకూరి లింగం, మిరుదొడ్డి పీహెచ్‌సీ డాక్టర్ అమీనా సుల్తానా, సీహెచ్‌ఓ లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

వేసవి శిబిరాలతో విద్యార్థులకు మేలు



బహుమతి ప్రదానం చేస్తున్న దృశ్యం

సెక్టోరియల్ అధికారి బేతి భాస్కర్

చేర్యాల(సిద్దిపేట): వేసవి శిబిరాల నిర్వహణతో విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభ, సృజనాత్మకతను వెలికి తీయొచ్చని సర్వశిక్షా అభియాన్ సిద్దిపేట సెక్టోరియల్ అధికారి బేతి భాస్కర్ అన్నారు. తపస్, వివేకానంద టీచర్స్‌అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత వేసవి బాలలశిబిరం గురువారంతో ముగిసింది. ఈ శిబిరాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శిబిరం నిర్వాహకులు మంతపురి గణేష్, తపస్ రాష్ట్ర బాధ్యులు వంగ నర్సిరెడ్డి, ప్రతినిధులు మీస వెంకటేశ్వర్లు, సురేందర్‌రెడ్డి, మలిపెద్ది బాలభాస్కర్, సిద్ధారెడ్డి, బుచ్చిదాసు, పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన సేవలు అందించాలి

చేర్యాల(సిద్దిపేట): రోగులకు మెరుగైన వైద్యం అందించాలని బీఆర్ఎస్ సోషల్ మీడియా మండల ఇన్‌చార్జి తాటికొండ సదానందం అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లిన ఆయన వైద్యులు సకాలంలో రాక పోవడంతో వారి తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత రోగులకు మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో ఆసుపత్రులకు రూ. వేల కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. వైద్య అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **తొగుట ఇన్‌చార్జి ఎంపీడీఓగా శ్రీనివాస్**

తొగుట(దుబ్బాక): తొగుట ఇన్‌చార్జి ఎంపీడీఓగా శ్రీనివాస్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపీడీఓగా విధులు నిర్వహించిన శ్రీధర్ దీర్ఘకాలిక సెలవుపై వెళ్లారు. దీంతో కార్యాలయ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్‌కు బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా పరిషత్ సీఈఓ ఆదేశాలు జారీచేశారు.

◆ **పేదలకు సాయం చేస్తే సంతృప్తి**

ములుగు(గజ్వేల్): పేదలకు సాయం చేస్తే సంతృప్తిగా ఉంటుందని ఏటుజెడ్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర యువజన కార్యదర్శి మహ్మద్ జుబేర్ పాష అన్నారు. ములుగు మండలం సర్వాపూర్ గ్రామానికి చెందిన మహ్మద్ హనీఫ్ మనవరాలు వివాహానికి హాజరై గురువారం రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు.

◆ **ఆర్థిక సాయం**

ములుగు(గజ్వేల్): ములుగు మండలం దాసర్లపల్లి గ్రామంలో గురువారం జరిగిన స్వామి, యాదమ్మ దంపతుల కుమార్తె అఖిల వివాహానికి ములుగు పీఏసీఎస్ చైర్మన్ బట్టు అంజిరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి ఆ కుటుంబానికి రూ.15వేలు ఆర్థిక సాయం చేశారు. అచ్చాయిపల్లి సర్పంచ్ రామచెంద్రం తదితరులు పాల్గొన్నారు.

కొండపాక(గజ్వేల్): లకుడారం గ్రామంలో మెరుగోజు లక్ష్మి–నర్సింహ్మాచారిల కూతురు భానుప్రియ వివాహానికి సర్పంచ్ దంపతులు కందూరి కనకవ్వ–ఐలయ్యలు పుస్తె మెట్టెలను, చెలిమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.10,600లు ఆర్థిక సాయం చేశారు. కానుగుల చంద్రం, మొరుగోజు కరుణాకర్ చారి, రాచకొండ మహిపాల్, పత్తిరి స్వామి, ఫౌండేషన్ సభ్యులు దొంతుల ఆనంద్, గుంటుకు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

◆ **అభిమాన సంఘం మండల కార్యవర్గం ఏర్పాటు**

కోహెడ(హుస్నాబాద్): హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌పై ఉన్న మమకారంతో మండలంలోని యువకులు 'సతీష్ అన్న అభిమాన సంఘం' పేరిట మండల కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా మార్క అనిల్‌గౌడ్, మండల కన్వీనర్‌గా వజ్జపల్లి శ్రీనివాస్, కో–కన్వీనర్‌గా తోట రాజ్‌కుమార్, కో ఆర్డినేటర్‌గా వెంకటస్వామి, సెక్రటరీగా వెంకటేశ్, పోగ్రాం కన్వీనర్‌గా గుగ్గిళ్ల కార్తీక్, ఆర్గనైజర్ సెక్రటరీగా భాస్కర్ ఎన్నికయ్యారు.

◆ **ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక**

చేర్యాల(సిద్దిపేట): మండల పరిధిలోని చుంచనకోటగ్రామ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. బుధవారం రాత్రి 'గో టు విలేజ్' కార్యక్రమాన్ని చుంచనకోటలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ డివిజన్ ఇన్‌చార్జి సనవాల ప్రసాద్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుడ్ల నర్సయ్య, ఉపాధ్యక్షుడిగా చెవిటి సిద్దులు, గౌరవ అధ్యక్షుడిగా సుతారి బాలయ్య, ప్రధాన కార్యదర్శిగా కొమ్ము సంజీవులు, కోశాధికారిగా గుడ్ల నర్సింహులు, ప్రచార కార్యదర్శిగా గుడ్ల సిద్దులు, సహాయ కార్యదర్శిగా గుడ్ల రాములు, సలహాదారులుగా సుతారి రమేశ్, బంగారి రామచంద్ర, గొర్రె శ్రీనివాస్‌లను ఎన్నుకున్నారు. ఎంఈఎఫ్ మండల అధ్యక్షుడు చదరపల్లి నరేశ, జిల్లా ప్రధాన కార్యదర్శి మరాఠీ సంతోష్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



◆ **బీఆర్ఎస్ యువత విభాగం ఎంపిక**

దుబ్బాకరూరల్: అక్బర్‌పేటభూంపల్లి మండలంలోని ఎనగుర్తి గ్రామంలో నూతన బీఆర్ఎస్ యువత విభాగాన్ని ఎంపిక చేశారు. యువత అధ్యక్షుడిగా సిర్రం రాజు, సోషల్ మీడియా అధ్యక్షుడిగా అనిల్‌కుమార్‌గౌడ్, విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా చిన్న ముత్యాల రాజులను ఎన్నుకున్నట్లు నియోజకవర్గ యూత్ ఇంచార్జి సురేష్‌గౌడ్ తెలిపారు. సర్పంచ్ గుండా శంకర్, లింబాద్రిగౌడ్, వెంకటపతి, ప్రశాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

◆ **గ్రామ కమిటీల నియామకాలు**

బెజ్జంకి(సిద్దిపేట): ముత్తన్నపేట కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీ, అనుబంధ విభాగాల బాధ్యులను గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆపార్టీ మండల అధ్యక్షుడు రత్నాకర్‌రెడ్డి తెలిపారు. అధ్యక్షుడిగా బండోజు సత్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా బొర్ర మహేశ్, యూత్ అధ్యక్షుడిగా కర్రావుల సందీప్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా రామంచ శేఖర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా సిరిసిల్ల స్వామి, ఉపాధ్యక్షుడిగా జతనం రమాకాంత్, బీసీ సెల్ అధ్యక్షుడిగా గాజ స్వామి, ఉపాధ్యక్షుడిగా జమేందర్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దామోదర్, ఉపసర్పంచ్ సుధీర్‌రెడ్డి, మచ్చ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


◆ **సనాతన ధర్మాభివృద్ధికి కృషి**

మిరుదొడ్డి(దుబ్బాక): సనాతన ధర్మాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని జిల్లా బ్రాహ్మణ సంఘం సహాయ కార్యదర్శి విఠాల రాజ పున్నయ్య శర్మ, దుబ్బాక తాలుకా బ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి విఠాల చంద్ర శేఖర్ శర్మ అన్నారు. తెలిపారు. గురువారం మిరుదొడ్డిలో మాట్లాడుతూ.. బ్రాహ్మణుల సంక్షేమం కోసం రాష్ట్ర రాజధానిలో విప్రహిత బ్రాహ్మణ సంక్షేమ సదనాన్ని ప్రారంభించడం శుభ సూచకమన్నారు. వైదిక, ఆధ్యాత్మిక సన్మార్గంలో నడిపిస్తున్న బ్రాహ్మణుల అభివృద్ధికి సంక్షేమ పథకాలను అమలు చేయిస్తున్న సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

◆ **వెల్మకన్నలో వైద్యశిబిరం**

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వెల్మకన్నలో హైదరాబాద్ సూరారం వద్దగల మల్లారెడ్డి ఆస్పత్రి ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేసి మందులు పంపిణీ చేశారు. ఆస్పత్రి వైద్యులు డాక్టర్ సుశాంత్‌రెడ్డి, డాక్టర్ సాయిస్వరూప్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామస్తులు వైద్యపరీక్షలు నిర్వహించి, చికిత్సలు చేశారు. ఈ సందర్భంగా బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. 105 మందికి చికిత్సలు చేసి, మందులు పంపిణీ చేశారు.

నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి



వినతి పత్రం అందిస్తున్నసీపీఎం నాయకులు

కొమురవెల్లి(సిద్దిపేట): ఇటీవల కురిసిన వడగండ్లవానకు పంట నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం చెల్లించాలని సీపీఎం మండల కార్యదర్శి చెట్టిపల్లి సత్తిరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల ఖాతాలో నష్టపరిహారం డబ్బులు జమచేస్తామని చెప్పి నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఏఒక్క రైతు ఖాతాలో డబ్బులు జమచేయలేదన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పంట నష్టపరిహారం అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాంసాగర్‌సర్పంచ్ తాడూరి రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు కృష్ణారెడ్డి, శారద, బాలకిషన్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.